# వి.ఐ.టి.-ఏ.పి స్కూల్ ఆఫ్ బిజినెస్,
# మాస్టర్ మైండ్స్‌తో అవగాహన ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్ 16 (ఆంధ్రపత్రిక):**వి.ఐ.టి.-ఏ.పి స్కూల్ ఆఫ్ బిజినెస్, వి.ఐ.టి.-ఏ.పి. విశ్వవిద్యాలయం మాస్టర్ మైండ్స్‌తో అవగాహన ఒప్పందం సంతకం కార్యక్రమం 16 ఏప్రిల్ 2021న అమరావతిలోని వి.ఐ.టి.-ఏ.పి. విశ్వవి ద్యాలయంలో జరిగింది. మాస్టర్ మైండ్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత విఐటి-ఎపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డా.ఎస్. వి.కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ సహకారంతో అధ్యాపకులకు మరియు విద్యార్థులకు సిఐ ఇంటిగ్రేటెడ్‌కరిక్యులమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా బి.కామ్ కోర్స్ ఉత్తీర్ణుదయ్యే సరికి విద్యార్థి సిఏ ఫౌండేషన్ మరియు ఇంటర్ కూడా పూర్తి చేయగలడని అన్నారు. బి.కామ్ (ఫైనాన్స్) గ్రాడ్యుయేట్లకు అనేక రంగాలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఉదాహరణకు బ్యాంకులు, బిజినెస్ స్కూల్స్, క్రెడిట్ ఆర్గనైజేషన్స్, కన్సల్టెన్సీలు, ఎకనామిక్ కన్సల్టింగ్ ఉద్యోగాలు, ఇండియన్ సివిల్ సర్వీసెస్, హెల్త్ డిపార్ట్‌మెంట్స్, ఇన్స్యూరెన్స్ ఇండస్ట్రీ, సెక్యూరిటీ పరిశ్రమ మరియు పెట్టుబడులు, తనఖా ఏజెన్సీలు వంటి రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలియచేసారు. అంతే కాకుండా ఈ రంగాలకే పరిమితం కాకుండా డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత విద్యను కొనసా గించవచ్చు లేదా చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ మరియు కంపెనీ సెక్రటరీషిప్‌ను వంటి ఉద్యోగాలను ఎన్నోకోవచ్చు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బి. కామ్ (ఫైనాన్స్) కోర్స్ ను రూపొందించామని ఈ కోర్స్ 6 సెమిస్టర్స్‌తో సిఏ సిలబస్ కూడా కలిగి ఉంటుందని తెలియచేసారు. కొనసాగించాలనుకునే వారికి విఐటి-ఎపి విశ్వవిద్యాలయం చాలా అనువైనది. ఈ కార్యక్రమం ఆరు సెమిస్టర్లలో విస్తరించి ఉంది మరియు CA



సిలబస్‌కు అనుకూలంగా ఉంటుందని తెలియచేసారు. మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ సి.ఎ. ఎంఎస్ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ, విఐటి-ఎపి మరియు మాస్టర్‌మైండ్స్ మధ్య భాగస్వామ్యం వాణిజ్య విద్యలో గేమ్ చేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యంతో పెద్ద సంఖ్యలో విఐటి-ఎపి విద్యార్థులు లబ్ది పొందుతారు మరియు బి. కామ్ మరియు సిఏలను ఒకేసారి అభ్యసించటం ద్వారా వారి విలువైన సమయాన్ని ఆదా చేసుకోగలుగుతారని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. సి.ఎల్.వి. శివకుమార్, డీన్ విఐటి-ఎపి స్కూల్ ఆఫ్ బిజినెస్ డా॥ ఎస్.జయవేలు, బి.కాం (ఫైనాన్స్) ప్రోగ్రాం చైర్ డాక్టర్ రవీంధర్ వాడపల్లి, మాస్టర్ మైండ్స్ సంస్థ చైర్మన్ మట్టుపల్లి శివ ప్రసాద్ పాల్గొన్నారు.